


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 18 ఆగస్టు 2025 | పేజీలు 8




- గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలకు నగరిదిట్ట
- అక్రమాలను అరికట్టడంలో రెవెన్యూ మైనింగ్ పోలీస్ శాఖ విఫలం
- మామూళ్లతో సరి పెట్టుకున్న అధికారులు

## అవినీతి, అక్రమాలపై ఎమ్మెల్యే ఉక్కుపాదం..

**ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చొరవతో అవినీతి అక్రమాలు అదుపులోకి..**

**ఇసుక, రేషన్‌బియ్యం అక్రమ రవాణాపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి**

**తిరుపతి, చిత్తూరు, మేజర్‌న్యూస్:** పేదల రేషన్ బియ్యం అక్రమ రవాణా గత 20 సంవత్సరాలుగా నగిరి పరివార ప్రాంతంలో మరియు సత్య వేడు మండలం ఎస్ఆర్ పురం మండలం ఈ ప్రాంతంలోని పేదల దగ్గర అతి తక్కువ రేటుకు బియ్యం విక్రయించి ఆ రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి కర్ణాటకకు అది ఎక్కువ రేట్లకు అమ్ముతారు గత పది సంవత్సరాలుగా నగిరి ఎమ్మెల్యే గాను రాష్ట్రమంత్రి గాను పనిచేసిన ఆర్కే రోజా గారు ఉన్న కాలంలో విపరీతంగా పేదల రేషన్ బియ్యం అక్రమ రవాణా విపరీతంగా జరిగింది అడ్డు అవధులు లేకుండా విచ్చలవిడిగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరిగింది రేషన్ బియ్యం అక్రమ రవాణా దారులు కోట్లాది రూపాయలు సంపాదించారు. అప్పటి రెవిన్యూ పోలీసు యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ నెల మామూలుగా పరిమితమయ్యారు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత కూడా అధికారుల తీరులు మారలేదు మామూలుకే పరిమితమైన వారిని అలర్ట్ చేసి అక్రమ రేషన్ బియ్యం రవాణాపై నిగా ఉంచమని గత నెలలో 4 లారీల అక్రమ రేషన్ బియ్యాన్ని అధికారులు చేత పట్టించారు సుమారు పది టన్నుల రేషన్ బియ్యం ఈ అక్రమ రేషన్ బియ్యానికి పాల్పడిన వారిని వెంటనే కేసు నమోదు చేసి ఆలస్యం చేయకుండా రిమాండ్ పంపించారు ఎమ్మెల్యే గారు రేషన్ బియ్యం అక్రమ రవాణా అవినీతిని అరికట్టడంలో 100% విజయం సాధించారు. ప్రజలు ఆయనను మంచి ఎమ్మెల్యేను ఎన్నుకున్నామని పొగుడుతున్నారు. ఇసుక అక్రమ రవాణా గత 20 సంవత్సరములుగా నగరి నుంచి తమిళనాడుకు టిప్పర్ల ద్వారా యథేచ్ఛగా రాత్రి వేళల్లో ఇసుక లారీలను తరలించి కోట్లాది రూపాయలు సంపాదించారు.

వివరాలు 5లో..

## కిక్ రాయుళ్లకు డబుల్ జోష్..!

- మద్యం షాపులకు అనుగుణంగా పర్మిట్ రూములు
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు
- అప్పటి వరకూ ఆగని మద్యం వ్యాపారులు
- ఇప్పటికే అనధికారికంగా కొన్ని చోట్ల ఏర్పాట్లు..
- డబ్బుంటే ఓపిక ఉన్నంత వరకు తాగొచ్చు..

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మద్యం షాపులకు అనుబంధంగా పర్మిట్ రూముల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం పచ్చ జెండా ఊపేందుకు సిద్ధ మవుతోంది. ప్రస్తుతం బార్ అండ్ రెస్టారెంట్ల అనుమతుల పునరుద్ధరణ ప్రక్రియ జరుగుతోంది. దీనిని ఈ నెలాఖరుకు పూర్తి చేయడంపై ఎక్సైజ్ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే మద్యం షాపులకు అనుబంధంగా పర్మిట్ రూముల ఏర్పాటుకు మార్గదర్శకాలు వెలువడనున్నాయి. వాస్తవానికి మద్యం షాపులు ప్రారంభమైనప్పటి నుంచే వాటి యజమానులు చాలాచోట్ల గుట్టు చప్పుడు కాకుండా పర్మిట్ రూములు ఏర్పాటు చేసేశారు. ఇప్పుడు ప్రభుత్వమే దీనికి అనుమతులు ఇస్తోందన్న సమాచారంతో ఇక విచ్చలవిడిగా పర్మిట్ రూములు తెరిచేసి పూటుగా తాగించేస్తున్నారు. గ్లాసులు, వెజ్, నాన్వెజ్ స్నాక్స్ ఏర్పాటు చేసి మరీ విక్రయించేస్తున్నారు. అర్ధరాత్రి వరకూ తెరిచే ఉంచుతున్నారు.

4 లో






## మాట చెప్పాం.. చేసి చూపాం..

- ఏడాదిలో సూపర్ సిక్స్.. సూపర్ హిట్ చేశాం
- పలమనేరులో ఎమ్మెల్యే అమర్ ఆధ్వర్యంలో రైతుల భారీ ట్రాక్టర్ ర్యాలీ

5 లో



## తిరుమలలో ఘనంగా ఉట్లోత్సవం

5 లో..



## అపరిశుభ్రతలో.. కెవిబి పురం

కెవిబి పురం మండల పరిధిలోని హెడ్ క్వార్టర్స్‌లో సంత జరిగే ప్రధాన మార్గం ఎప్పుడూ అపరిశుభ్రతతో నిండి వుంటుంది. కాస్తంత వర్షం పడితే చాలు రోడ్లన్నీ బురదమయంగా మారుతూ వుంటాయి. పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది దృష్టి సారించక ఈ స్థితి అంటూ ప్రజల చర్చ..



5 లో

# సింహాచలం కండ్రిగ గ్రామస్తులపై కేసులు నమోదు

## శ్రీకాళహస్తి ఫారెస్ట్ రేంజర్ లోకేష్



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి అటవీ క్షేత్రం కార్యాలయంలో అటవీ క్షేత్రాధికారి లోకేష్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం 2025-26లో శ్రీకాళహస్తి రేంజ్‌లో గల పల్లం సెక్షన్ పరిధిలో, మన్నవరం బీటు, ఇలగనూరు రిజర్వ్ ఫారెస్ట్ యందు స్కీములు ద్వారా 50 హెక్టార్లు ప్లాంటేషన్ చేయుటకు గవర్నమెంట్ వారు అనుమతి ఇచ్చి ఉన్నారని, తదుపరి ఈ పనులు నిమిత్తం ఫారెస్ట్ అధికారులు ఇలగనూరు రిజర్వ్ ఫారెస్ట్ యందు ప్లాంటేషన్ పనులు చేయుచుండగా దగ్గరలో గల సింహాచల కండ్రిగ గ్రామానికి చెందిన కొంతమంది వచ్చి పనులు చేయకుండా అడ్డుకోవడం జరిగింది, ఫారెస్ట్ అధికారులు రిజర్వు ఫారెస్టు యందు పనులు అడ్డుకోవడం చట్ట రిత్యా నేరము అని తెలుపగా, వారు మాకు గతంలో ఇక్కడ రెవిన్యూ శాఖ వారు డికెటి పట్టాలు ఇచ్చి ఉన్నారని ఇది మా భూమి అని చెప్పి ప్లాంటేషన్ పనులు అడ్డుకోవడం జరిగిందని, తదుపరి ఇందుకు సంబంధించి రికార్డులను పరిశీలించగా 2010 లో సింహాచల కండ్రిగ గ్రామానికి చెందిన కొంతమంది రైతులు హైకోర్టు ఆశ్రయించినారని తదుపరి హైకోర్టు విచారించి డిస్పోజ్ చేసి మూడు నెలలు లోపల రెవెన్యూ, ఫారెస్ట్ వారు జాయింట్ సర్వే చేసి జిల్లా కలెక్టర్ ని నిర్ణయం తీసుకోమని తెలిపి ఉందని తెలిపారు. దీని ప్రకారం రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు సర్వే చేసి పట్టాలు ఇచ్చిన భూమి రిజర్వు ఫారెస్ట్ గా డిక్లేర్ చేసి రిపోర్టును జిల్లా కలెక్టర్ కి పంపియున్నారు. రెవిన్యూ శాఖ వారు ఈ పట్టాలన్ని క్యాన్సిల్ అయినవని చెప్పి ఉన్నారు. ఈ భూమి 1970లో రిజర్వు ఫారెస్ట్ గా డిక్లేర్ అయి ఉన్నది. అప్పటి నుండి ఇది అటవీశాఖ ఆధీనంలోనే ఉన్నదని తెలిపారు. ఫారెస్ట్ అధికారులు ఈనెల 11వ తేదీ ఇలగనూరు రిజర్వ్ ఫారెస్ట్ యందు ప్లాంటేషన్ పనులు చేయుచుండగా సింహాచల కండ్రిగ గ్రామస్తులు వచ్చి మళ్లీ అడ్డుకోవడం జరిగింది . ఫారెస్ట్ సిబ్బంది ఇది రిజర్వ్ ఫారెస్ట్ అని, మీ డీకేటి పట్టాలు క్యాన్సిల్ అయినాయని ఎన్ని సార్లు చెప్పినను వినకుండా పనులు అడ్డుకోవడం నేరమని తెలుపుగా అయినను వారు వినకుండా ఫారెస్ట్ అధికారులపై దౌర్జన్యానికి రావడం జరిగిందని తెలిపారు. ఫారెస్ట్ అధికారులు వారిపై అటవీ చట్టం, బి ఎన్ ఎస్ చట్టం ప్రకారం సింహాచల కండ్రిగ గ్రామానికి చెందిన 1) కసుమురి కోటయ్య, తండ్రి ఈశ్వరయ్య 2) పామర్తి సాంబ శివయ్య, తండ్రి %ల%. చిన్నయ్య 3) తక్కిల్లపాటి తిరుపాలయ్య, తండ్రి %ు%. పండయ్య 4) బండి ప్రసాద్, తండ్రి %దీ% సుబ్బరామయ్య మరియు 5) కసుమురి శంకరయ్య, తండ్రి కె చిన్న సుబ్బరామయ్య వారిపై కేసులు నమోదు చేసామని తెలిపారు. వారిని తొందర్లోనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపిస్తామని చెప్పడం జరిగింది. వచ్చే వారంలో పోలీసు ఫారెస్ట్. రెవెన్యూ వారు సంయుక్తంగా ఇలగనూరు రిజర్వు అడవి యందు 144 సెక్షన్ విధించి ప్లాంటేషన్ పనులు చేయుటకు నిర్ణయించడం జరిగింది అని తెలిపారు. వారు రిజర్వ్ ఫారెస్ట్ లోకి అనుమతి లేకుండా ఎవరూ రాకూడదని, వచ్చి పనులు అడ్డుకోవడం చట్టరిత్యా నేరము అని, ఇలా ఎవరైనా చేసిన యెడల వారిపై అటవీ చట్టాలు ప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి ఎ. గిరీశం, ఫారెస్టు బీటు అధికారి పి. సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ర పూజతో చవితి వేడుకలు ప్రారంభం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని రాజగోపాల పురం మూడో వీధిలో యంగ్ బ్రేవ్ బాయ్స్ ఆధ్వర్యంలో గత 37 ఏళ్లుగా వినాయక చవితి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈక్రమంలో ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహించనున్న చవితి వేడుకలలో భాగంగా ఆదివారం కర్ర పూజతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యంగ్ బ్రేవ్ బాయ్స్ మాట్లాడుతూ గత 37 ఏళ్లుగా రాజగోపాలపురం మూడో వీధిలో కులమతాల కతీతంగా భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు గణనాథుడికి విశేష పూజలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది మరింత వైభవంగా చవితి వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పార్వతి సుతుడైన వినాయకుడిని పూజించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అత్యంత వైభవంగా నిర్వహించనున్న చవితి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. గణనాథుడి నిమజ్జనం రోజున లడ్డు వేలం పాటను సైతం ఎంతో వేడుక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మా కాని శీను, దర్శి ప్రకాష్, మనోజ్ రెడ్డి, భవదీప్ తేజ, హేమంత్, యువత తదితరులు పాల్గొన్నారు.



## పెద్దబాలశిక్ష విద్యార్థుల విజ్ఞాన సర్వస్వం

**- తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప**



**పలమనేరు, మేజర్ న్యూస్:** పెద్ద బాలశిక్ష పుస్తకం పాఠశాల స్థాయి విద్యార్థులకు విజ్ఞాన సర్వస్వం లాంటిదని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప అన్నారు. ఆదివారం కళామందిరంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ముద్రించిన పెద్ద బాలశిక్ష పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లల చేత ఈ పుస్తకాన్ని రోజుకో గంట సేపు చదివిస్తే సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారన్నారు. సంస్థ అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు మాట్లాడుతూ... ఈ పుస్తకాలు అన్నిటిని ఆసక్తి గల విద్యార్థులకు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బాలాజీ,మాధవరెడ్డి, సీతారామయ్య, కన్నయ్య నాయుడు,దామోదర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి మహిళల పాలాభిషేకం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్ట ణంలోని మహిళలు ఆదివారం సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీలలోని సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు బస్సులలో ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు కల్పించినందుకు మహిళల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో నూర్, జగదీష్ ,సయ్యద్ , నూర్ షా, ముబారక్, గంగ రాజా, అఫ్రో జ్, మజ్ను పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామికి సాధర స్వాగతం



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు సాదర స్వాగతం పలికారు. మంత్రికి శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి గోపీచంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి వైభవంగా కళ్యాణోత్సవం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మధ్యాహ్నం పుష్కరిణి వద్ద వైభవంగా వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ అంగ రంగ వైభవంగా మంగళ వాయి ద్యాలు మధ్య కళ్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉభయ దాతలుగా కావేరి పురుషోత్తం మొదలియార్ వారి కుటుంబ సభ్యులు జయలక్ష్మి దొరసామిరెడ్డి వారి కుటుంబ సభ్యులు నీరజ గోపాల్ నాయుడు పోస్టల్ డిపార్ట్మెంట్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ అధికారి కృష్ణ నాయక్, రవి యాదవ్ రాజశేఖర్, వాసుదేవ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్, ఉభయ దాతలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి..

**తుడా విసి శుభం బన్సల్ పిలుపు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆనాధికార లేఔట్ల ప్లాట్ల క్రమబద్దీకరణ పథకం 2020 పొడిగించుచు సవరణ ఉత్తర్వులు జీవో నెంబర్ 134 జారీ చేసిందని తుడా వైస్ చైర్మన్ శుభం బన్సల్ ఒక ప్రకటనలు తెలియజేశారు. 2020 డిసెంబర్ 31 నాటికి దరఖాస్తు చేసుకోలేని ప్లాట్ యజమానులకు ప్రయోజనం కల్పించడానికి 2025 జూన్ 30 ముందు వేసిన అనధికార లేఔట్లలో రిజిస్ట్రేషన్ కాబడిన అనధికార ప్లాట్లను ప్రణాళిక బద్ధంగా తీసుకురావడానికి ఈ పథకము కొన సాగింపు చేయబడిందని తెలిపారు. ఈ పథకము మున్సిపల్,స్థానిక సంస్థలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వెలుపల మాస్టర్ ప్లాన్లు జోనల్ డెవలప్మెంట్ ప్లాన్లు పరిధిలోని గ్రామపంచాయతీలు మరియు పరిశ్రమల ప్రాంత పరిధిలోని ప్రాంతాలకు వర్తిస్తుంది. ఈ పథకంలో ఆమోదించబడిన లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ద్వారా కానీ స్వయంగా కానీ అనధికార లేఅవుట్ లో ఉన్న మీ స్థలముల ప్లాన్లు తయారుచేసుకుని అపరాధ రుసుములో 50% లేదా 10,000/ రూపాయలకు తగ్గకుండా చెల్లించి నోటిఫికేషన్ ఇచ్చిన రోజు నుంచి 90 రోజులలోపు సంబంధిత యాజమాన్యపు హక్కు పత్రములు ప్లాన్లతో ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొన వలెనని తెలియజేశారు. ఈ అవకాశాన్ని అక్రమ లేఅవుట్ వేసిన యాజమాన్యం అందులో ప్లాట్స్ కొనుగోలు చేసిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డీఎస్సీలో ప్రతిభ విద్యార్థికి మంత్రి సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదల చేసిన మెగా డీ ఎస్సీ ఫైనల్‌కీ మెరిట్ ఫలితాలలో గాంధీ రోడ్ లోని నారాయణ డీఎస్సీ కోచింగ్ సెంటర్ విద్యార్థిని ఎం.ఉషా రాణి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా పర్యటనలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆమెను సన్మానించి అభినందించారు. వీరితోపాటు 300 మంది అభ్యర్థులు ఉపాధ్యాయులుగా తమ సంస్థ ద్వారా ఎంపికయ్యారని డైరెక్టర్ నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ డైరెక్టర్ నారాయణ, మాజీ మంత్రి పరసారత్నం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్ ఉన్నారు.

## గణేష్ ఉత్సవాల కమిటీలతో సీఐ జయచంద్ర

**రేణిగుంట మేజర్ న్యూస్:** పట్టణంలోని వినాయక కమిటీల నిర్వాహకులతో రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. వినాయక చవితి పండగ ప్రతీ ఒక్కరూ శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని నిబంధనల మేరకే వేడుకలు నిర్వహించాలని ట్రాఫిక్ అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీటితో పాటుగా వినాయక మండపాల వద్ద వచ్చే మహిళలు, పిల్లల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని, స్థానికంగా అనుకోని సమస్యలు తలెత్తితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# నేటి నుంచి విద్యారంగ సమస్యలపై నిరసనలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు విద్యారంగ సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆదివారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, భగత్ రవి మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలోని పలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సొంతభవనాలు లేక విద్యార్థుల అనేక అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ ప్రభుత్వ వసతి గృహాలలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా విద్యారంగంలో సమస్యలు అలాగే ఉన్నాయని, విద్యలో విప్లవం తీసుకొస్తానన్న లోకేష్ మాటలు నీటిమూటలుగా మిగిలాయన్నారు. విద్యాలయాలలో సమస్యలు నేటికీ వెక్కిరిస్తున్నాయని చెప్పారు. స్కాలర్షిప్లు, పీజురీయింబర్స్మెంట్ సకాలంలో అందిస్తామన్న కూటమి ప్రభుత్వం రూ.6,400కోట్లు బకాయిలు చెల్లించకపోవడం దారుణమన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి ప్రభుత్వం మెడలు వంచాలని, విద్యార్థులుపెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, వినోద్, తేజ, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, రవీంద్ర, పాల్గొన్నారు.

### హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు
## దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** కేంద్ర రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అప్లైడ్ న్యూ ట్రీషియన్ 2025-26 ఏడాదికి హొటల్ మేనేజ్మెంట్ కోర్సు లకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ఏపీ టూరిజం అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఎస్.సి (హెచ్ అండ్ హెచ్.ఎ) 3 సంవత్సరాల డిగ్రీ కోర్సుకు ఇంటర్ లో 40 శాతంపై మార్కులు సాధించిన అభ్యర్థులు, క్రాఫ్ట్ కోర్సు ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ అండ్ పెటిసరి కోర్సుకు ఎస్.ఎస్.సి పాసైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సర్టిఫికెట్ కోర్సు ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ కోర్సుకు ఎస్.ఎస్.సి పాసైన వారు దరఖాస్తు చేసు కోవచ్చున్నారు. ఈ కోర్సులకు వయోపరిమితి లేదని స్పష్టం చేశారు. కోర్సులు పూర్తయిన అనంతరం ఏపీ పర్యాటక శాఖ హొటళ్లు, ప్రముఖ ఫైవ్ స్టార్ హొటళ్లో ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 25 లోపు తిరుపతి లోని తమ కళాశాలకు దరఖా స్తులు పంపాలని కోరారు. ఇందులో యువతీ యువకులకు వేరువేరుగా హాస్టల్ సదుపాయం ఉంటుంద న్నారు. దరఖాస్తులు www.sihmtpt.org నుంచి పొందచ్చని తెలిపారు. ఇతర వివరాలకు 9701343846, 9100558006, 970044 0604 నెంబర్లను సంప్రదిం చాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులందరూ సద్వినియోలన్నారు.

## వేడుకగా ఆర్యవైశ్య వృద్ధ దంపతుల కనకాభిషేకం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** శ్రీవాసవి ఆర్యవైశ్య సేవా సమాజం ఆధ్వర్యంలో తిరుచానూరులోని శ్రీపద్మావతి కల్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య వృద్ధ దంపతుల కనకాభిషేక మహోత్సవం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా తొలిత వినాయక పూజ, గోపూజ చేపట్టారు. అనంతరం రాష్ట్రం నలు మూలల నుంచి విచ్చేసిన 50 ఏళ్లు దాటిన వృద్ధదంపతులను వేదికపైకి ఆహ్వానించి కంకణ ధారణ చేయించారు. దంపతులకు చందనపు మాలలు ధరింపజేసి, వేద పండితుల వేద మంత్రోచ్చరణల నడుమ కనకాభిషేక మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం 70 ఏళ్లు దాటిన ఆర్యవైశ్య వృద్ధ దంపతులకు షష్టిపూర్తి భీమ రథ శాంతి చేపట్టి సహస్ర చంద్ర దర్శనం, శాంతి పూజలు, శాంతి హోమం నిర్వహించారు. దంపతులకు వెండి జల్లెడలో 108 బంగారు పూలు, 108 వెండిపూలు, గంగాజలాలతో అభిషేకం చేశా రు. అనంతరం వృద్ధ దంపతులకు వస్త్రాలు, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం అందజేశారు. దంపతులకు ఇస్కాన్ ప్రభువుల ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఇస్కాన్ ప్రతినిధి లీలా పారా యణ దాస్, నిర్వాహకులు దిండుకుర్తి నరసిహంహులు, పామిడి రామూర్తి, వెంకటేష్ గుప్తా, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలి

**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు. మాట్లా డుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈనెల ఆగస్టు 23న ఒంగోలు లో జరిగే రాష్ట్ర సిపిఐ 28 వ మహాసభల ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని నియోజకవర్గంలోని సీపీఐ, అనుబంధ సంఘాలు , కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ నాయకులు కత్తి రవి, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు సి.వి.ఆర్ కుమార్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు రాజా , చెంచు రామయ్య, బాల, మస్తాన్ వలి, ఇన్సాఫ్ నాయకులు జమాల్ పాల్గొన్నారు.

## హాస్టల్‌లో విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్న వార్డెన్, ప్రిన్సిపాల్



**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలంలోని బాలుర బీసీ గురుకుల పాఠశాలలో ఆదివారం విద్యార్థుల చేత వార్డెన్ వెట్టి చాకిరి చేయిస్తున్నారు. ఉదయం టిఫిన్ తయారు చేసేందుకు విద్యార్థుల చేత చపాతి పిండి పిసికిస్తూ, ఉడకబెట్టిన ఉర్లగడ్డలను తొక్కు తీయించి కుర్మాకు రెడీ చేయిస్తున్న వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థం కానీ స్థితిలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరహాలో వారనికి రెండు, మూడుసార్లు పిల్లలకు వెట్టి చాకిరి తప్పడం లేదు. ప్రిన్సిపాల్ నారాయణ రావు పిల్లల చేత బలవంతంగా చేస్తున్నారని, మీరు చేయక పోతే తినేదానికి తిండి ఎలా వస్తుందిరా అంటూ పిల్లలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పూరీలు తయారు చేసేందుకు 20 మంది విద్యార్థుల సహకారం తీసుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ నారాయణరావు అంగీకరించారు. ఇకపై అలా జరగదని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల చేత వెట్టిచక్ర చేస్తున్న హాస్టల్ వార్డెన్ ప్రిన్సిపాల్ పై గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





### కార్యకర్తలు బాబు షూరిటీ
## మోసం గ్యారెంటీ
### కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ లో గ్రామ కమిటీలు కీలకంగా పని చేయాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం చిచ్చిలివారి పల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ కమిటీలు పూర్తి చేసి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించడం పై ప్రజలకు తెలియజేయాలన్నారు. బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. ప్రజలు మోసం చేసిన కుటుంబ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలే ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా తయారు చేయాలన్నారు. రాబోవు రోజులలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలకు పెద్ద పీఠ వేస్తామని తెలిపారు. దీనిని కార్యకర్తలు దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్ఆర్సీపీ నాయకులు కమలాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఐటీ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ రెడ్డి, బాలాజీ, శ్రీకాంత్, శివ కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



**తిరుపతిక్రైమ్, మేజర్ న్యూస్:** సినీ నటులు చిరంజీవి బర్తడే నీ పురస్కరించుకొని మహిళలకు కుట్టుమిషన్లు చీరలను హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆదివారం కచ్చపి ఆడిటోరియంలో చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు యువతకు నృత్య పోటీలతో పాటు సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేశారు. సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చిరంజీవి వ్యక్తిత్వం సేవలు గురించి ప్రత్యేకంగా వివరించారు. చిరంజీవి రాజకీయాల్లో తక్కువ కాలం ఉన్న ఎమ్మెల్యేగా ఎంపీ కేంద్ర మంత్రిగా పనిచేసే రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఎమ్మెల్యే ఆర్ అండ్ శ్రీనివాసులు తనయుడు వారిని జగన్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రేపటితో ముగియనున్న డీఫార్మసీ ధరఖాస్తుల గడువు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025-28 విద్యాసంవత్సరానికి సంబంధించి డీఫార్మసీ కోర్సులో ప్రవేశాలకు ధరఖాస్తులకు మంగళవారంతో గడువు ముగయనుంది. డీఫార్మసీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు వందశాతం ఉపాధి, ఉద్యోగావకాశాలు ఉంటాయని, కోర్సు పూర్తి చేసి ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రిన్సిపల్ ధ్వారకనాథ్ రెడ్డి చెప్పారు. ఇంటర్ బైపీసీ, ఎంపీసీ చేసిన ఆసక్తి విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రవేశాలకు సంబంధించి మరిన్ని వివరాలకొరకు కళాశాలలోని ఫార్మసీ విభాగాన్ని లేక ఈ క్రింది 99088 57585, 9966761446, 99635 41557 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# కిక్ రాయుళ్ళకు డబుల్ జోష్

(మొదటిపేజీ తరువాయి)

దీంతో, తాగుబోతులు అక్కడే తాగి.. తూలుతూండటంతో అటుగా వెళ్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పర్మిట్‌కు రైట్ రైట్ అన్న చందాగా మద్యం ద్వారా వస్తున్న ఆదాయాన్ని మరింతగా పెంచుకునేందుకు కూటమి ప్రభుత్వం కొత్త మార్గాలు వెతుకుతోంది. ఇందులో భాగంగా మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న ఈ విధానాన్ని పునః ప్రారంభించే దిశగా ఎక్సైజ్ శాఖ ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది. ఈ నెలాఖరులోపు పర్మిట్ రూములకు అనుమతులివ్వాలని ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు సైతం జారీ చేసింది. నూతన విధానంలో భాగంగా కూటమి ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యక్తు లకు



కట్టబెట్టింది. అప్పటి నుంచి తిరుపతి జిల్లావ్యాప్తంగా మద్యం విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా మద్యంషాపులకు ప్రభుత్వం అనుమతు లిచ్చింది. వీటికి అనుబంధంగా ఒక్కొక్కటి చొప్పున రూములు ఏర్పాటు కానున్నాయి. కార్పొరేషన్, మున్సిపల్ సిట్టింగ్ పరిధిలో పర్మిట్ రూముకు రూ.7.50లక్షలు, ఇతర ప్రాంతాల్లో రూ.5లక్షల చొప్పున ప్రభుత్వం ఫీజు ప్రకటించింది. సగటున ఒక్కో షాపునకు రూ.5లక్షలు వసూలు చేసినా.. ప్రభుత్వానికి ఏటా అదనంగా రూ.కోట్ల ఆదాయం సమకూరనుంది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని పర్మిట్ దుకాణాలకు ఏడాదికి రూ.5 లక్షలు పర్మిట్ రూం ఫీజుగా ఇప్పటికే సమస్త సౌకర్యాలతో ఉన్నాయి. వాస్తవానికి ఇప్పటికే ప్రతిషాపు వద్ద ఒక పర్మిట్ రూంను అనధికారికంగా తెరిచేశారు. అది కూడా ఏదో చిన్న గది అనుకుంటే పొరపాటే. సువిశాల ప్రాంగణాల్లో ప్రభుత్వ నిబంధనలుతోసిరాసి మరీ ఏర్పాట్లు చేశారు. మందుబాబులు కూర్చొని తాగేందుకు కుర్చీలు, టేబుళ్లు వేశారు. వర్షం, ఎండపడకుండా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగి రీలుగా మారుస్తున్నారు.

**ఆదాయమే లక్ష్యమా?**... ఆదాయమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నూతనమద్యంపాలసీని తీసుకువచ్చింది. జిల్లా వ్యాప్తంగా షాపులు దక్కించుకున్న వ్యాపారులు ఆరు విడతల్లో లైసెన్సు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. వార్షిక లైసెన్సు ఫీజులో 1/6వంతు చెల్లించారు. పర్మిట్ రూంలు సైతం అందుబాటులోకి వస్తే ఆదాయం మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రభుత్వం ఆదాయమే లక్ష్యంగా మద్యాన్ని ఏరులై పారిస్తోందని, దీనివలన శాంతి భద్రతల సమస్యలు తలెత్తే ప్రమాదం పొంచి ఉంటుందని పలువురు విమర్శిస్తున్నారు. ఇంతే కాకుండా విశాలమైన షెడ్లు వేసి.. బయటకు తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. షెడ్డు లోపల పెద్ద ఫ్లడ్లైటు వేసి మరీ మందు అందజేస్తున్నారు. మంచింగ్ కోసం అన్ని రకాల నాన్ వెజ్ ఆహార పదార్థాలను అక్కడే ఉంచు తున్నారు. ఎంతసేపైనా కూర్చునేందుకు అవకాశం కల్పిస్తుండటంతో మందుబాబులు ఉదయం నుంచి రాత్రి వరకూ అక్కడే తప్పతాగి తూలుతున్నారు.

## తొండవాడలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు
## హాజరైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చంద్రగిరి మండలం, తొండవాడ గ్రామంలో అత్యంత వైభవంగా జరిగాయి.. ఈ వేడుకలకు తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గ్రామంలో వెలిసిన శ్రీకృష్ణ స్వామివారిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం శ్రీకృష్ణ స్వామి వారి ఊరేగింపుకు పూజ నిర్వహించి రథాన్ని లాగారు. అంతకుమునుపు వేడుకలకు హాజరైన డాలర్స్ దివాకర్ రెడ్డికి గ్రామ పెద్దలు యువకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్, మురళి రెడ్డి,సోముయాదవ్, తపసి మురళి రెడ్డి, నందయాదవ్,శీనుయాదవ్, చక్రి యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వేడుకగా రాజనాల బండ తిరునాళ్లు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంగళపల్లి పంచాయితీ రాజనాల బండ తిరణాలు వేడుకగా జరిగాయి. సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండ ప్రసన్న ఆంజనేయ స్వామికి తిరునాళ్లు అంటేనే ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రాజీనాల పండుగ భక్తులతో కుక్కిరిసి పోయింది. చౌడేపల్లి, వెంగళపల్లి, పెద్ద కొండా మరి, కాగతి, కొలింపల్లి తదితర ప్రాంతాల నుంచి కలశాలు బండకు చేరుకున్నాయి. అనంతరం నాలుగు గ్రామాల నుంచి దేవరెద్దులు పాత గోబలవారిపల్లికి చేరుకున్నాయి. అక్కడ విశేష పూజలు అనంతరం దేవరెద్దులను బండ పైకి తీసుకొచ్చారు. అదేవిధంగా బోయకొండ గంగమ్మ జన్మస్థలమైన కొలింపల్లి నుంచి బండకు చేరుకొని తిరుణాలను సూక్ష్మ రూపంలో దర్శించుకున్నారు. టిటిడి ఆధ్వర్యంలో రాజనాలబందపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే ప్రసన్న ఆంజనేయ స్వామికి ప్రధానార్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విశేష పూజలు అలంకరణ నిర్వహించారు. టిటిడి ఆధ్వర్యంలో రాజనాలబండ విద్యుత్ దీపాలతో దివ్యాంగ సుందరంగా అలంకరించారు. ముఖ్యంగా రాజనాల బండ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్లోత్సవం హైలెట్గా నిలిచింది. పాకిమాను బరిగిన అనంతరం ఉట్లోస్థవం ఘనంగా నిర్వహించారు. ఆసక్తిగా తిలకించారు. అదే విధంగా ఉట్లోత్సవం యువకులందరూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు పర్యవేక్షించారు. ఎస్సై నాగేశ్వర రావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఏపీ ఉపాధ్యాయ సంఘం నేతలు కోరారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని వారి నివాసంలో ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) పక్షాన రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ, ప్రధాన కార్యదర్శి జివి సత్యనారాయణ, రాష్ట్ర కోశాధికారి సురేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీత కలసి సమస్యల పరిష్కారానికై వినతి అందజేశారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి అన్ని కేడర్ల ప్రమోషన్లు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 12వ పిఆర్సి కమిటీ, ఐఆర్ ప్రకటన, డిఏల ప్రకటన, ఆర్థిక బకాయిల విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలుగు మీడియం సమాంతరంగా కొనసాగించాలని, 302 జీవో పునరుద్ధరించి గతంలో ఉన్న విధంగా జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు చేపట్టాలని, డీఈఓ పూల్‌లో ఉన్న పండితుల, పీఈటీల ప్రమోషన్ల విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. వీటితోపాటు పాఠశాల విద్యారంగ సమస్యలు ఉపాధ్యాయుల సమస్యలపై సుమారు అరగంట పాటు మంత్రితో ఆపాస్ సంఘ నేతలు చర్చించారు. వీటన్నిటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్ వ్యక్తిగతంగా తాను అన్ని సమస్యలపైన రిపోర్టును తెప్పించుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి నారా లోకేష్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు.



## డీఏ బకాయిల కోసం హైకోర్టును ఆశ్రయించిన ఏపీసిపిఎస్ఈఏ

### రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ వెల్లడి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు రాజ్యాంగబద్ధంగా న్యాయబద్ధంగా తక్కాల్సిన డిఏ బకాయిలను మొత్తం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల తరఫున ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ సిపిఎస్ ఈఏ) హైకోర్టులో ఈనెల 14న కేసు ఫైల్ చేయడం జరిగిందని అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సిపిఎస్ రద్దు కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాడి, ఆ పోరాట ఫలితంగా మరణించిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలకు ఫ్యామిలీ పెన్షన్, డెత్ గ్రాట్యుటీ సాధించి పెట్టిన ఏకైక అసోసి యేషన్‌గా సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీసిపిఎస్ఈఏ) చరిత్రలో నిలిచిందన్నారు. అసోసియేషన్ తరపున రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కులు, విలువల కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు తమ అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



# అవినీతి అక్రమాలపై ఎమ్మెల్యే ఉక్కు పాదం

(మొదటిపేజీ తరువాయి)

గత పది సంవత్సరాలలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టవలసిన అధికారులు ఇసుక అక్రమ దారులతో చేయి కలిపి మైనింగ్ రెవెన్యూ పోలీస్ అధికారులు బాగా సంపాదించుకున్నారు ఈ పది సంవత్సరాలు కూడా ఎమ్మెల్యేగా మంత్రిగాను ఆర్కే రోజా గారు ఉన్నంత కాలం విచ్చలవిడిగా యథేచ్ఛగా అవినీతి అక్రమాలకు హద్దులు లేకపోయింది. ఇసుక అక్రమ దారులు అధికారులు రాజకీయ నాయకులు మూకుమ్మడిగా కోట్లాది రూపాయలు సంపాదించు కున్నారు. ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గెలిచిన తర్వాత ఇసుక అక్రమ రవాణాలు అరికట్టాలని మన ఇసుక మన ప్రజలకే ఉపయోగపడాలని మంచి ఉద్దేశంతో గత నెలలోనే ఏడు టిప్పర్లను రాత్రి 12 గంటలకు అధికారులను అలర్ట్ చేసి పట్టుకున్నారు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన నేరస్తులను వెంటనే ఆలస్యం చేయక కేసులు నమోదు చేసి రిమాండ్‌కి తరలించారు. ప్రజలు నన్ను ఇష్టపడి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు నేను అన్ని రంగాలలో ప్రజలకు న్యాయం చేయడానికి అన్ని విధాల కృషి చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా అవినీతి అక్రమాలను అరికట్టడంలో పూర్తిగా బాధ్యతలు తీసుకొని ఎమ్మెల్యే గారు విజయం సాధించారు. గ్రావెల్ కంకర్లు మాఫియా గత పది సంవత్సరములగా విజయపురం మండలం లోనూ నగరి మండలంలోని గ్రావెల్ కంకర్లు విచ్చలవిడిగా తమిళనాడుకి బిల్లులు చెల్లించకుండా రాయల్టీ కట్టకుండా దౌర్జన్యంతో రాజకీయ బలంతో అప్పట్లో ఎమ్మెల్యే గాను మంత్రిగాను పనిచేసిన ఆర్కే రోజా గారు అవినీతి అక్రమాలకు ఆజ్యం పోశారు. రాజకీయ నాయకులు ఉద్యోగస్తులు మూకుమ్మడిగా దోచుకోవడానికి సిద్ధమై హద్దులు అవధులు లేకుండా విచ్చలవిడిగా 10% ప్రభుత్వానికి రాయల్టీ కట్టి 90 శాతం బిల్లులు లేకుండా రావలెను. కంకరణ విచ్చలవిడిగా అక్రమంగా తమిళనాడుకు తరలించి కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన గాలి భాను ప్రకాష్ తమ వంతు అవినీతి అక్రమాలను అరి కట్టడానికి పూనుకొని అధికారులను అలర్ట్ చేసి రోడ్డు పైన పోయే గ్రావెల్‌గాని కంకర్లుగాని ప్రతీ టిప్పర్‌కు బిల్లు ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం నడుస్తుంది. అవినీతి అక్రమాలు అరికట్టడంలో పూర్తిగా ఎమ్మెల్యే 100% విజయం సాధించారు. గంజాయి గ్యాంబ్లింగ్ నగరిలో విచ్చలవిడిగా కొనసాగేది. ప్రస్తుతం వీటిని కూడా అరికట్టడంలో ఎమ్మెల్యే సక్సెస్ అయ్యారు భూ కబ్జాదారులు నగరిలో ఎప్పుడులేని విధంగా ప్రస్తుతం ఏర్పడ్డారు. నగరిలో ఓ ప్రదేశానికి చెందిన ఐదు మంది మాత్రమే ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పార్కిన్స్ టెక్‌టైల్స్ దేశమ్మ గుడి సమీపంలో 242/1 లో విస్తీర్ణం 1.98 సెంట్లు కలదు. ఈ ఆస్తిని పార్కిన్స్ టెక్‌టైల్స్ సంబంధించిన 27మంది కార్మికులు అనంతపురం లేబర్ కోర్టులో వేశారు. ఈ భూమి మొత్తం కార్మికులకు అటాచ్మెంట్ అయింది. 3/4/2025 సంవత్సరంలో అనంతపూర్ లేబర్ కోర్టులో వేలం వేయడానికి సిద్ధమ య్యారు. నగరి నుంచి వేలం పాడడానికి పది మంది యజమానులు హాజరయ్యారు. అయినా ఆ రోజు వేలం రద్దయింది. పార్కిన్స్ టెక్‌టైల్స్ 27 మంది యజమాన్యం కార్మికులకు వారి జీతభత్యాలు చెల్లిస్తామని కోర్టులో వకాల్తా వేసి టైం తీసుకుని 27 మందికి మొత్తం డబ్బులు చెల్లించి లేబర్ కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని నగిరి ఎస్‌ఆర్‌ఓలో లక్కినేని విజయ్ చందర్, ఆర్.విజయ్ కుమారి పేరిట రిజిస్టర్‌అయింది. దాని తర్వాత మ్యుటేషన్ మూలంగా వన్ బి అడంగల్ వారి పేరిట ఖాతా నెంబర్ తో సహా వచ్చేసింది. తహసీల్దార్ వారిచే ఎంజాయ్మెంట్ సర్టిఫికెట్ కూడా పొంది ఉన్నారు. ఈనెల ఏడో తారీఖున కార్మికులకు 27 మందికి చిన్న విందు ఏర్పాటు చేసి మూడు జెసిబిలతో పనిచేస్తుండగా దళిత వాడికి చెందిన స్టీఫెన్ తో పాటు వారి అల్లుడు మోహన్ వారి అనుచరులు మధు జబరాజ్ వినోద్ అనేవారు. అమాయకమైన దళితులు ఆయన ప్రక్కనున్న ల్యాండ్ ఓనర్ ఈ మునిరత్నం వారిని రెచ్చగొట్టి మాపై దాడులు జరపమని పంపించారని మాకు అర్థమైంది. 2010 సంవత్సరంలో పార్కిన్స్ టెక్‌టైల్స్ కార్మికులకు 270 మంది కార్మికులకు పర్మనెంట్ అయిన కార్మికుడికి 18000చొప్పున టెంపరరీ కార్మికుడికి 9000 చొప్పున ఫుల్ సెటిల్మెంట్ చేసి వంద రూపాయలు స్టాంపుతో రెండు రిసిప్టతో బలంగా సంతకాలు పెట్టుకున్నారని ఈ27 మంది కార్మికులు తెలిపారు. ఆరోజు ఈ 27 మంది కార్మికులు అతినివద్ద అతి తక్కువ అమౌంటు తీసుకోవడానికి ఇష్టపడలేక తిరిగి వచ్చేసి కోర్టు ద్వారా విజయం సాధించారు. ఇదిజీర్ణించుకోలేక చేసిన కుట్రయే ఇది ఇదేవిధంగా శ్రీనివాసులు నాయుడు ఈ భూమిని కొనాలనుకున్నాడు. అతనికి దక్కకపోగా ఒక దళితుడు ఇక్కడ భూమి ఉంటే ఎలా అని సహించలేక ఓర్వలేక పగతో దళితులైన ఆర్.విజయకుమారి, రామచంద్రపై మాపై ఉసిగొల్పి పంపితే వారు వచ్చిఎటువంటి రికార్డులు లేకుండా ఆ భూమికి వారికి ఎటువంటి సంబంధం కూడా లేదు. అయినా వారు ఆ భూమికి సంబంధించిన ఓనర్లను బెదిరించి దౌర్జన్యం చేసి జెసిబిలను రాళ్లతో రవి భయభ్రాంతులకు గురిచేసి ల్యాండ్ యజమానిని బూతులు తిట్టి జెసిబిలను తరుముకున్నారు. కానీ మేము అక్కడ 30 మంది వరకు ఉన్నాను లాండ్ ఆర్డర్ ప్రాబ్లం రాకుండా భూమి యజమాని ఆర్.విజయ్‌కుమారి పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫిర్యాదు ఇచ్చారు. ఎస్ఐ ఈ భూమికి సంబంధించిన ఏవైనా రికార్డులు ఉంటే తెమ్మని చెప్పినా తేలేదు ఇంతలో వారి భర్త డిఎస్పిని కలిశారు రికార్డులు సమర్పించారు. వారికి మీరు రూమ్ లోకి వెళ్ళవద్దు వెళితే మీ పైన కేసులు పెడతామని చెప్పారు మీ దగ్గర ఏమైనా ఉందా అంటే వారి దగ్గర ఏమీ లేదు మరల గంట తర్వాత ఫోన్ చేసి డిఎస్పి మీరు ఆ భూమి వద్దకు వెళ్ళ వద్దు సమస్యలు పెద్దదవుతాయని తెలిపారు. మేము వెళ్లలేదు కంప్లైంట్ ఇచ్చి పది రోజులు కావస్తున్న ఎటువంటి చర్యలు చేపట్టలేదు గత శనివారం జిల్లా ఎస్పీని కలవడానికి వెళ్ళాము ఎస్పీ లేకపోవడంతో అడిషనల్ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు ఇచ్చాము అయినా ఎటువంటి స్పందన లేదు డీఎస్పీ అండదండలు మెండుగా ఉన్నాయని తెలియ వచ్చింది. నా భర్త, కార్మికులు వెళ్ళి డిఎస్పిని కలిసి క్షుణ్ణంగా విషయాన్ని చెప్పాలని ఆయన దగ్గరికి వెళితే ఆఫీసు లోపల వెళ్లి జరిగిన సంఘటనను తెలియ జేస్తూ ఉంటే మమ్మల్ని బయటికి పొమ్మని అరిచి వారి కానిస్టేబుల్‌తో బయటకు పంపించారు నేను దళితుడిని తెలుసు అయినను కార్మికుల మధ్య నన్ను ఘోరంగా అవమానపరిచి మానసిక క్షోభకు గురిచేసి తరిమి వేశారు. నేను ఒక 15సంవత్సరముల సీనియర్ జర్నలిస్టను, ఓ ప్రముఖ దినపత్రిక మేనేజర్‌గా పని చేశాను, జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులుగా ప్రజలకు అన్ని రంగాల్లో వారికి అండగా ఉంటూ సేవా దృక్పథంతో పనిచేస్తున్నాను. వివిధ గ్రామాలకు 15 అంబేద్కర్ విగ్రహాలను డొనేట్ చేశాను. అయినా దళితుడని నన్ను అవమానపరిచి బయటకు పంపారు డీఎస్పీ. దళితుడుగా పుట్టడమే నేరమా పాపమా శాపమా ఎస్పీ గారూ.. వెంటనే దీనిపై స్పందించి పూర్తిగా దర్యాప్తు చేసి మాకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

# మాట చెప్పాం... చేసి చూపాం

**రాష్టానికి ఆదాయ మార్గాలు అన్వేషిస్తూ.. సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి**

**వైకాపా చేసిన తప్పుడు కార్యక్రమాల సరిదిద్దేందుకే సమయం సరిపోతోంది**

**చిత్తశుద్ధితో పని చేసి చెప్పిన పనులన్నీ పూర్తి చేస్తాం**

**రైతు సంబర సభలో ప్రసంగించిన ఎమ్మెల్యే**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కుటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన హామీలను ఏడాదిలోనే చేసి చూపామని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా పలమనేరులో ఆదివారం నియోజకవర్గంలోని రైతులు భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పెద్దచెరువు నుంచి మార్కెట్ యార్డ్ వరకు వందలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించిన రైతు సంబరాల సభలో ఆయన ప్రసంగించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చి రైతులతో మమేకం కావడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. ఎన్నికలకు ముందు కూటమి పార్టీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగా పింఛన్లకు సంబంధించి చెప్పినమాట ప్రకారం నాలుగువేలకు పెంచడమే కాక అధికారం చేపట్టిన వెంటనే అమలు చేశామన్నారు. గత ప్రభుత్వంలో ఒక్కబిడ్డకే అమ్మఒడి ఇస్తే ఈ ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చి మాట నిలబెట్టుకున్నామన్నారు. రైతు భరోసా కింద గతంలో 14వెలు ఇస్తే ఈ ప్రభుత్వం 20వెలు ఇస్తున్నామన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 15న ఉచిత బస్సు అమలు చేసి చూపామని తెలిపారు. 2019-24లో జగన్ ప్రభుత్వం చేసిన అరాచకాలు అవినీతితో రాష్ట్రం అదా పాతాళానికి తొక్కడంతో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని మళ్లీ గాడీలో పెట్టి కార్యక్రమాలు చేయడానికి ఏడాది పట్టిందని వివరించారు. ఏడాది కాలంలో రైతులకు ఇబ్బందికరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని రద్దు పరిచామని, మెగా డీఎస్సీ తదితరాలను అమలు చేశామని గుర్తు చేసారు. పలమనేరులో రైతుల కోసం 33 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌యార్డ్ సదుపాయాన్ని కల్పించనున్నామన్నారు. ఇక మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. గతంలో జగన్ ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని మూర డ్రిప్ పైపు కూడా ఇవ్వలేదన్నారు. గతంలో రైతుల సంక్షేమం కోసం హంద్రీనీవా ద్వారా నీళ్లు తీసుకొస్తే ఎన్నికలకు ముందు జగన్ స్టంట్స్ చేసి చూపించి రైతుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని ప్రదర్శించారని విమర్శించారు. నేడు 2వేల కోట్లతో హంద్రీనీవా, గాలేరు- నగరి ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని జగన్ భయానక వాతావరణంలోకి నెట్టేయడంతో పెట్టుబడిదారులు పారిపోయే పరిస్థితి ఏర్పడిందని మళ్ళీ జగన్‌ను రానివ్వకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఏదేమైనా గత ప్రభుత్వం చేసిన తప్పుడు కార్యక్రమాలు సరిదిద్దేందుకే సమయం సరిపోతున్నదన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చెప్పిన కార్యక్రమాలన్నీ చేశామని చిత్త శుద్ధితో మాట ప్రకారం పని చేస్తూ సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు ఆర్వి బాలాజీ, రామచంద్ర నాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ, సోమశేఖర్ గౌడ్, ఆనంద, నాగరాజు రెడ్డి, ఆర్.బి.సి కుట్టి, నాగరాజ్, గిరి, సుబ్రహ్మణ్యం గౌడు, దీపికా కృష్ణమూర్తి, బిఆర్‌సి కుమార్, భాస్కర్ యాదవ్, బిజెపి అధ్యక్షుడు విజయ్ జనసేన నాయకులు దిలీప్‌లతో పాటు నియోజక వర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.



# తిరుచానూరులో ఘనంగా ఉట్లోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీకృష్ణ స్వామివారి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా ఆదివారం సాయంత్రం వేడుకగా ఉట్లోత్సవం జరిగింది. ఇందులోభాగంగా మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు శ్రీ కృష్ణ స్వామివారికి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు శ్రీకృష్ణ స్వామివారి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. సాయంత్రం 6.15 గంటల నుండి శ్రీకృష్ణ స్వామివారి ఊరేగింపు సందర్భంగా ఉట్లోత్సవం, ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# అపరిశుభ్రతలో కేవీబీ.పురం

**కేవీబీ.పురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని హెడ్‌క్వార్టర్స్‌లో సంత జరిగే ప్రధాన మార్గంలో అపరిశుభ్రత ఎక్కువ అవ్వడంతో స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కెవిబి.పురంలో సంత జరిగే ప్రాంతంలో ఏ చిన్నపాటి వర్షానికి అయినా డ్రైనేజీ వాటర్ నిల్వ ఉండడం జరుగుతుంది. ఈ తాసిల్దార్ వారి కార్యాలయానికి ఉండటం అలాగే ఇక్కడ నీళ్లు నిలువ ఎక్కువ ఉండటం వలన పాదా చారులకు మరియు వాహనదారులకు ఇబ్బందిగా ఉండటం జరుగుతుంది. ఇదే రహదారి గుండా ప్రతి రెవెన్యూ అధికారులు వెళ్తూ ఉండడం జరుగుతుంది. స్థానిక ప్రజలు పలుమార్లు అధికారులకు ప్రజలు చెప్పి చూసినా కూడా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ ఎంతోమంది రెవెన్యూ అధికారులు తాసిల్దార్ వారి కార్యాలయానికి వెళ్లవలసి ఉంటుంది. ఇదే ప్రాంతంలో ప్రతి సోమవారం రోజు జనసంద్రోహంతో కూరగాయల సంత జరుగుతూ ఉంది. ప్రతి ఒక్కరూ ఈ ప్రదేశాన్ని చూసి మాట్లాడుకోవడం తప్పితే సమస్యను తీసుకు వెళ్లినా కూడా అధికారులు ఈ సమస్యపై చొరవచూపటం లేదు అని నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని వాపోయారు.



## పాండిచ్చేరిలో కాలభైరవుడుకి విశేషమైన పూజలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పాండిచ్చేరిలో శ్రీకృష్ణాష్టమి పండుగ శుభ సందర్భంగా పీఠాధిపతులు గణేష్‌అయ్యర్ వారి శివాలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి 2024 ఎలక్షన్‌లో అఖండ మెజార్టీతో గెలిస్తే కాలభైరవుడికి విశేష పూజలు, హెూమాలు చేయిస్తామని శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం నేత గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య మొక్కడం జరిగింది. ఆ మొక్కుబడిని పాండిచ్చేరిలో గణేష్ అయ్యం గార్ పీఠాధిపతులు ద్వారా కాలభైరవుడికి విశేష హెూమములు పూజలు చేయించడం జరిగింది.



## పరసా కస్తూరి వర్ధంతిలో బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నేత మాజీ మంత్రి పరసారత్నం సతీమణి పరసా కస్తూరి వర్ధంతి సందర్భంగా తిరుపతిలో నిర్వహించారు. మెడికల్ క్యాంపు కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ హాజరాయ్యరు. కస్తూరి చిత్రపటానికి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.



## తిరుచి వారికి ఊరేగిన సుబ్రహ్మణ్య స్వామి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృతి సందర్భంగా హరహర నామ స్మరణలతో ఆలయంలో మారుమో గింది. భక్తులు పాలకావిడి, పుష్ప కావిడి, పన్నీరు కావిడి, మయూరకావడి సమర్పించి నొక్కులు తీర్చు కున్నారు. గుండు గురుస్వామి వీధిలో ఉన్న గిరిజనులు చెందిన వారు స్వామి అమ్మలకు మంగళ వాయిద్యాలు మధ్య స్వామివారికి వరస ఊరేగింపు తీసుకొచ్చారు. రాత్రి స్వామి అమ్మవార్లు సర్వాంగ సుందరంగా అలం కరించి వేద పండితులు మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను తెప్పలపై విహరించారు. కార్యనిర్వక కార్యదర్శి కృష్ణ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రవి యాదవ్, బిజెపి నాయకుడు రామ్ శెట్టి రాజశేఖర్, హేమంత్ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్, వివిధ గ్రామానికి చెందిన భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీఐ హనుమంతప్ప గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## చవితి ఉత్సవాల్లో నిర్వాహకులు సహకరించాలి: డీఎస్పీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** వినాయక చవితి సంధర్భంగా నిర్వాహకులు సహకారాన్ని అందించి ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా సహకరించా లని డిఎస్పీ గీతాకుమారి కోరారు. ఆది వారం గూడూరు పట్టణ ఇద్దరు సీఐలు ఎస్సైలు, ఏఎస్ఐ లతో కలిసి వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీజేలు బాణాసంచా వేడుకలకు దూరంగా ఉండాలని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు.



## తీరంలో ఈదురు గాలులు, తుంపర్ల వర్షం

**వాకాడు, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి వాకాడు మండల పరిధిలో ని సముద్రతీరంలో ఈదురుగాలులు, తుంపర్ల వర్షం పడుతుంది. దీని కారణంగా వాకాడు మండలం తూపిలిపాళెం సముద్రతీరంలో శని వారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం తోపాటు కెరటాలు ఎగసిపడుతూ చలిగాలులు వీస్తున్నాయి. సోమవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో సాయం త్రానికి సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. దీంతో మత్స్యకార గ్రామాల్లో భయాందోళన పరిస్థితులు నెలకొన్నా యి. మత్స్యకారులు తమ వేటసామాగ్రిని సురక్షిత ప్రాంతాలకు తరలించి భద్రపరుస్తున్నారు. అల్పపీడనం ప్రభావంతో పర్యాటకులు లేక సముద్రతీరం బోసిపోయింది.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మం సోమవారం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈకార్యక్రమంలో అన్నిశాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో విడాట్ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి, దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు లను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం మండల అధ్యక్షులు ప్రేమకుమార్, మున్సి పాలిటీ అధ్యక్షులు రాజ్‌కుమార్‌లు ఆదివారం






తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో అందజే శారు. 33 మందికి గాను రూ.36,09,854 చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడు తూ ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం చంద్రబాబునాయుడు నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రెస్కో చైర్మన్ ప్రతాప్, కడాకమిటీ రామచంద్ర, రఘు,సుగుణమ్మ, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, చంద్ర, జనీ, ఉదయ్, హేమంబర్ గౌడు, రాజ్‌గోపాల్, వెంకటేష్, బాలాజీ, మహేంద్ర, మురళి మొదలైన నాయకులు పాల్గొన్నారు.

## మా ప్లాట్ల భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించండి

### కలెక్టర్‌కు భూ బాధితుల వేడుకోలు



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సొంత స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకోవాలనే ఆశతో కొన్న ప్లాట్ల భూమిని రెవెన్యూ అధికారులు 22ఏ జాబితాలో నమోదు చేయడం జరిగిందని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వాస్తవ రికార్డులను పరిశీలించి తమ ప్లాట్లో ఉన్న భూమి సర్వే నంబర్లను నిషేధిత జాబితా నుండి తొలగించాలని ప్లాట్ల యజ మానులు నాగేశ్వరరావు మరికొందరు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. 1961 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గెజిట్ నోటిఫికేషన్ కూడా ఇచ్చారని,ఈ విషయాన్ని విస్మరించిన రెవెన్యూ అధికారులు 1974 రికార్డుల ప్రకారం తాము ఫ్లాట్లు కొనుగోలు చేసిన సర్వే నంబర్లు 19, 23, 24కు సంబంధించిన వాటిని ప్రభుత్వ భూములు గా చూపుతున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య పరిష్కారం కోసం తిరుగుతున్నామని, ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడును,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వగా ఆయన కలెక్టర్‌కు రెఫర్ చేశారన్నారు. తమకు న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తుంటే ఈనెల 7వ తేదీన తిరుపతి ఆర్డిఓ తమ ఫైల్‌ను తిరస్కరిం చారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2015 మార్చి 17వ తేదీన తాము ప్లాట్లు కొనుగోలు చేసిన సర్వే నంబర్లకు సంబంధించి నాలుగు రిజిస్ట్రేషన్లు జరిగి ఉన్న ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా అప్పటి కలెక్టర్ నిషేధిత జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమి అయితే ఇన్ని రిజిస్ట్రేషన్లు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. చట్టబద్ధమైన అన్ని ఆధారాలను రెవెన్యూ అధికారులు ఎందుకు విస్మరిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఎంతో ఆశతో డబ్బులు కూడ పెట్టి కొనుగోలు చేసిన ఫ్లాట్ల భూములు ఈ విధంగా సమస్యల్లో రెవెన్యూ అధికారులు ఇరికిస్తే ఇక న్యాయం ఎవరు చేస్తారని ప్రశ్నిం చారు. ఇల్లు కట్టుకునేందుకు, ఇతర లావాదేవీలు జరుపుకునేందుకు వీలుకాకుండా ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మీరయ్య, శారద, పద్మశ్రీ, పద్మావతి, అన్నపూర్ణమ్మ, రామసుబ్బమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## కేవీ ఆసుపత్రిలో వైద్య శిబిరం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని మాయాబజార్‌లో




ఉన్న కేవీ హాస్పిటల్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతంలో గోపాల్ అన్న అతిపెద్ద కె.విహాస్పిటల్‌ను ఏర్పాటు చేసి మంచి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఈరోజు ఎక్కువగా బీపీ షుగర్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని వేలాది రూపాయలు మందులకే ఖర్చు అవుతాయని ఇటువంటి పరిస్థితుల్లో పేద ప్రజల కొరకు కేవీ హాస్పిటల్ జిబిఆర్ ఫౌండేషన్ తక్కువ ఖర్చుతో రెండు నెలలకు సరిపడా మందులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్, డాక్టర్లు త్రివిక్రమ్, కీర్తి నారా, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## భగవద్గీత సర్వ మానవాళికి దిక్సూచిక

### శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

భగవంతుని ముఖపద్మముల నుండి వెలువడిన భగవద్గీత మకరందం సర్వ సర్వ మానవళికి దిక్సూచిక అని శ్రీకృష్ణ చారి ట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంభాకం ముని కృష్ణారెడ్డి తెలిపారు. భవద్గీతను పటించడం వలన అనేక ప్రయో జనాలు ఉన్నాయని జీవితంలో సరైన మార్గాన్ని చూపించటం ఒత్తిడి తగ్గించడం నైతిక విలువ పెంపొందించడం జీవితంలో ఎదురయ్యే సవాలను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇవ్వడం భవద్గీత అనేది ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే అద్భుతమైన గ్రంథమని పేర్కొ న్నారు. భగవద్గీత మకరందని ప్రతి ఒక్కరు కచ్చితంగా చదవాలని లేని ఎడల శ్రావణం చేయాలని అన్నారు భగవద్గీత చదవడం వినడం ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని చిన్ననాటి నుంచే భగవద్గీత పిల్లలకు నేర్పించాలని, అలాగే భగవద్గీతలో ఒక సబ్జెక్టుగా చర్చి విద్యా ర్థులకు విద్యార్థి దశ నుంచే బోధించే విధంగా ప్రభుత్వా లు చర్యలు తీసుకోవాల న్నారు. దీని ద్వారా ఎంతో ఉన్నతమైన సంస్కృతిని అవలంబించవచ్చని తెలి పారు. భగవద్గీతలో చద వాలి అనుకున్న వారు నన్ను సంప్రదిస్తే వారికి ఉచితంగా భగవద్గీత మకరందాన్ని అందజేస్తాన ని తెలిపారు. విద్యార్థులకు సరళమైన తెలుగులో బొమ్మలతో కూడిన భగవద్గీతను రూపొంది స్తున్నామని త్వరలో ప్రతి ఒక్కరు తెలుగులో చదివే విధంగా భగవద్గీతను వెలుగులోకి తెస్తున్నామని ఆయన తెలిపారు. కృష్ణాష్టమి పండుగ సందర్భంగా భగవద్గీతను శ్రీకాళ హస్తి సీనియర్ ప్రముఖ జర్నలిస్ట్ విసి వెంకటయ్యకు భగవద్గీతను అందజేశారు.



## ఎంజీఎం హాస్పిటల్స్‌లో ఆర్ఎంపి డాక్టర్లు సమావేశం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పటల్‌లో ప్రతీ సంవత్సరం నిర్వహించే ఆర్ఎంపి డాక్టర్స్ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఈ ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి దాదాపు 150 మంది హాజరైనారు. శ్రీకాళహస్తి, తొట్టంబెడు, కేవిబి.పురం, నాయుడుపేట, వరదయ్యపాలెం, సూళ్లూరుపేట, ఏర్పేడు, బిఎన్.కండ్రిగ మండలాల నుండి పాల్గొన్నారు. ఆర్ఎంపిలు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ ఆవరణలో జరిగే ఈ ఆత్మీయ సమ్మేళనం ఎన్నో విషయాలు తెలియ చేస్తుందని, ప్రతీ ఒక్కరు ఒకరికొకరు స్నేహ భావంతో మెలుగుతూ పేదలకు ఎలా వైద్య సేవలు చేయాలి అనే ఎన్నో విషయాలు గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్స్ ఆతిద్యమిచ్చి దగ్గరుండి అన్ని వసతులు కల్పించారని ప్రత్యేకంగా హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



## జాతీయ స్కూల్ గేమ్స్‌కు దివ్యనంద ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్లో నిర్వహించే జాతీయస్థాయి సీబీఎస్ఈ స్కూల్ గేమ్స్ పోటీలకు భారతీయ విద్యా భవన్ శ్రీవెంకటేశ్వర విద్యాలయ విద్యార్థి వి.దివ్యానంద ఎంపిక య్యారు. సామర్లకోట లక్ష్య స్కూల్ వేదికగా ఈనెల 14 నుంచి 16 వరకు సిబిఎస్ఈ స్కూల్ సౌత్ జోన్ 1 నిర్వహించారు. తిరుపతి శ్రీవెంకటేశ్వర విద్యాలయ స్కూల్ విద్యార్థి వి.దివ్యానంద పాల్గొని అండర్ 14 రితిమిక్ యోగాసనా చాంపియన్షిప్లో వెండి పతకం సాధించారు. జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు సాధించాలని వారి తల్లిదండ్రులు ఆకాంక్షించారు.




## క్రీడలు మానసిక జడత్వాన్ని పెంపొందిస్తాయి

### చైర్మన్ బొల్లినేని జగన్నాథం నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా సీనియర్ మహిళా భాగంలో ఎంపికైన టువంటి క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఈ క్రీడాకారులుకు కోచింగ్ జరుగుతున్నది. ఈ క్యాంపులో కోచింగ్ తీసుకుంటున్నా క్రీడాకారులను చిత్తూరు జిల్లా బాల్ బ్యాట్మింటన్ చైర్మన్ జగన్నాథ నాయుడు క్యాంపుకు విచ్చేశారు. క్రీడాకారులకు, క్రీడలను ఉపయోగాలు, క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి దోహదపడతాయని ఉద్యోగరీత్యా అవకాశాలు ఉంటాయన్నారు. ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండాలని తెలియజేశారు. ఈ కోచింగ్ క్యాంపులో ఉన్నటువంటి క్రీడాకారుణిలు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను చూపించి జాతీయ స్థాయికి వెళ్లాలని సూచించారు కార్యక్రమంలో చిత్తూరు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ వెంకటస్వామి వ్యాయామ ఉపాధ్యాయులు క్రాంతికుమార్ పాల్గొన్నారు.



## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయమని తిరుపతి జిల్లా భవననిర్మాణ కార్మికుల జిల్లా అధ్యక్షులు కత్తి రవి పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలిపారు. పెండింగ్ క్లైములును వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ప్రసవాలకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే చాలా ప్రమాదాలలో చాలామంది కార్మికులు అంగవైకల్యం చెందారని కొంతమంది చనిపోయారని వారికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం నుండి అందించవలసిన నిధులు వెంటనే తక్షణమే వారికి అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు భవన నిర్మాణ కార్మికుల కన్వీంగ్ కమిటీ (ఏఐటియుసి) ఎన్నుకున్నారు. కన్వీనర్ గా మీరా బాబు, సభ్యులుగా రాజా, చెంచు రామయ్య బాల, మస్తాన్ వలి,లను ఎన్నుకున్నారు. అనంతరం లేబర్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్‌లను భవన నిర్మాణ కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.




## గూడూరును జిల్లాగా ప్రకటించాలి :జిల్లా సాధన సమితి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో గూడూరు ను జిల్లా కేంద్రంగా చేయాలని గూడూరు పట్టణ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను కలిసి గూడూరును జిల్లా కేంద్రంగా చేయవలసిందిగా వినతి పత్రాన్ని ఎమ్మెల్యే ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేసే ప్రక్రియ జరిగితే గూడూరును తప్పనిసరిగా జిల్లా చేయించేందుకు కృషి చేస్తానని మంత్రుల కమిటీ వద్దకు గూడూరు ప్రజల కోరికను, ఆకాంక్షను అందరి అభిప్రాయాలను మంత్రుల కమిటీ వద్దకు తీసుకుపోతానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గూడూరు పర్యటనకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ హామీ ఇచ్చిన మేరకు గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలి. అలా లేనిపక్షంలో గూడూరులో ఇచ్చిన హామీ మేరకు గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపాలని కోరుతానని చెప్పారు. గూడూరు ను తిరుపతి జిల్లాలో కలిపినందువల్ల సాధారణ ప్రజలు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, అన్ని రంగాల వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తిరుపతికి వెళ్లాలంటే 140 కిలోమీటర్ల పైగా ప్రయాణించాల్సి వస్తుందని గూడూరును గనుక జిల్లా చేసినట్లయితే చిల్లకూరు మండలంలో అనేక పరిశ్రమలు ఉన్నాయని నాయుడు పేటలో మేనకూరు సెజ్, ప్రధానంగా తిరుపతి, చెన్నైకి వెళ్లాలంటే రైల్వే జోన్, పెద్ద రెవిన్యూ డివిజన్, ఉన్నందున ప్రజల ఆకాంక్ష మేరకు ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు జిల్లా సాధన సమితి కన్వీనర్ వేగూరు రాజేంద్రప్రసాద్, సుమన్ రెడ్డి, అశోక్, గోపి, పురుషోత్తం, పసల వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్, దినేష్, ఇబ్రహీం, సంతన్, విజయ్, రాజేష్ ,శివ,మధు, వెంకట రమణ ఇంకా అనేకమంది పాల్గొనడం జరిగింది.



## సెప్టెంబరు 5 నుండి 7 వరకు శ్రీపద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరుగనుంది ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సెప్టెంబరు 5వ తేదీన పవిత్రప్రతిష్ఠ, సెప్టెంబరు 6న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 7న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ.750 చెల్లించి గృహస్తులు (ఒకరికి ఒక రోజు) ఈ పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారు. పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబరు 2వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబరు 4వ తేదీన అంకురార్పణ సందర్భంగా తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 5వ తేదీ అభిషేకానంతర దర్శనం, లక్ష్మీ పూజ సేవలను రద్దు చేశారు. ఆదేవిధంగా సెప్టెంబరు 5, 6, 7వ తేదీలలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవను టిటిడి రద్దు చేసింది.

**సెప్టెంబరు 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం...** శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబరు 2వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహిస్తారు.అనంతరం ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 10 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు.

## అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఓ పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ పాకనాటి హరికృష్ణ. కార్యదర్శిగా పి.రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా ఆనందరావు, ఓంప్రకాష్ రెడ్డి, రాఘవులు, డాక్టర్ వెంకటేశ్వర్లు, బి రామయ్య. కోశాధికారిగా కృష్ణప్రసాద్, కార్య నిర్వహణ కార్యదర్శిగా డాక్టర్ రామకృష్ణారెడ్డి ఎంపికకాగా, మరో ఆరు మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులు డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్, మాస్టర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆసియా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్, ప్రపంచ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వంటి సంస్థలకు అనుబంధంగా జిల్లా కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ప్రపంచ మాస్టార్ అథ్లెటిక్స్‌కు అంతర్జాతీయ, జాతీయ ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు ఉండడంతో విజేతలుస్పోర్ట్స్ రిజర్వేషన్లు పొందేందుకు అర్హులన్నారు. మాస్టర్ అథ్లెటిక్స్‌లో పాల్గొనడానికి అథ్లెట్లు సాధారణంగా 30 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలన్నారు. అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు జనసేన పార్టీ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 18న జండా ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గందోడి చరణ్ రాయల్ తెలిపారు. నియోజకవర్గ నాయకుడు సోమశేఖర్ రాయల్ ఆధ్వర్యంలో కల్లూరు, సదుం, సోమల, చౌడేపల్లి, పుంగనూరు పట్టణాల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన నాయకులు వీర మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా ఆరణి మదన్ పుట్టిన రోజు వేడుకలు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** జనసేన యువ నాయకులు ఆరణి మదన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన చిన్న కుమారుడు జగన్‌తో కలిసి కట్ చేశారు. అనంతరం 18, 19 డివిజన్‌లలో జేఎంసి ట్రస్ట్ తరుపున ఏర్పాటు చేసిన రెండు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను ఎమ్మెల్యే ఆరణి, శ్యాప్‌ఛైర్మన్ రవి నాయుడులు ప్రారంభించారు. 18వ డివిజన్ పరిధిలోని బండారి ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయగా 19వ డివిజన్‌లోని అన్నా క్యాంటిన్ సమీపంలో మరొకటి ఏర్పాటు చేశారు. మదన్ పుట్టిన రోజు సందర్భంగా ఎంఆర్ పల్లి పరిధిలోని రెండు డివిజన్‌ల్లో రెండు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను జెఎంసి ట్రస్ట్ తరుపున ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జీవకోనలోనూ రెండు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను మూడు నెలల కిందట సొంత నిధులతో ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. వెనుకబడిన కాలనీల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డివిజన్లలోని



సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్ళుతున్నట్లు ఆయన చెప్పారు. మదన్ పుట్టిన రోజు సందర్భంగా రెండు ఆర్వో మినరల్ ప్లాంట్లను ఎమ్మెల్యే ప్రారంభించడం సంతోషంగా ఉందని శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు అన్నారు. ఇచ్చిన మాటను నెరవేరుస్తున్న ప్రజాప్రతినిధి ఆరణి శ్రీనివాసులు అని ఆయన చెప్పారు. గత పాలకులు ప్రజా ధనాన్ని లూటి చేశారని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులు అభివృద్ధే అజెండాగా పని చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు సూరా సుధాకర్ రెడ్డి, కార్పోరేటర్లు సికే రేవతి, వరికుంట్ల నారాయణ, పొన్నాల చంద్ర, ఎస్ కే బాబు, మహేష్ యాదవ్, రాజా రెడ్డి, నీలాద్రీ, వివేక్, ఉదయ్ కుమార్, జానకి రామ్ రెడ్డి, దుర్గా మల్లేష్, మురళీ, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆళ్వార్ మురళీ, ఆముదాల వెంకటేష్, సుబ్బా యాదవ్, వినోద్, సుభాషిణి, కొండా రాజ్ మోహన్, బాబ్జీ, రాజేష్ ఆచ్చారి, సుధా, బాలిశెట్టి కిషోర్, దూది రమేష్, బండ్ల లక్ష్మీపతి, మధులత, శిరీష, కూరపాటి సురేష్, మునిరామయ్య, సానె శ్రీనివాస్, జీవన్ పాల్గొన్నారు.




# వేణుగోపాలస్వామి ఆలయంలో ఉట్లోత్సవం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి తోమాల కొలువు అర్చన మొదటి గంట సర్వదర్శనం ఉత్సవాలకు పాలు, పెరుగు తేనె హరిద్రవం చందన పసుపుతో కూడిన స్నాపన తిరుమంజనం నిర్వహించారు. శుద్ధి రెండో గంట సర్వదర్శనం సాయంత్రం ఆలయ వద్ద శుద్ధి ఆస్థానం సర్వదర్శనం ఉత్సవాలు సమర్పణ గోపూజ కార్యక్రమాన్ని వేదపండితులు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద కార్వేటి వంశానికి చెందిన వారు ఉట్లు ఉత్సవాన్ని నిర్వహించారు. అతనికి ఆలయం వారు కుటుంబ సభ్యులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుచి వాహనపై ఊరేగింపు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి నుంచి మొక్కులు తెచ్చుకున్నారు. ఆలయం వద్ద చిన్నారులు కృష్ణుని వేషధారణలో ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఊరేగింపు అనంతరం ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవి, ఆలయ అధికారి సురేష్ కుమార్, ప్రధాన అర్చకులు గోపాలచార్యులు శబరి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# తిరుమలలో వేడుకగా ఉట్లోత్సవం



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా తిరుమలలో ఆదివారం ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించిన మరునాడు ఉట్లోత్సవాన్ని (శిక్యోత్సవం) నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శ్రీమలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై తిరువీధులలో ఊరేగుతూ పలు ప్రాంతాల్లో ఉట్లోత్సవాన్ని తిలకించారు. ముందుగా శ్రీమలయప్ప స్వామి వారు, శ్రీకృష్ణస్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా శ్రీ పెద్దజీయర్ మఠానికి వేంచేపు చేశారు. అక్కడ ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత శ్రీవారి ఆలయం ఎదుట ఉట్లోత్సవం ఉత్సాహంగా జరిగింది. సాయంత్రం నుండి రాత్రి వరకు ఆద్యంతం కోలాహలంగా పలు ప్రాంతాల్లో సాగిన ఈ ఉట్లోత్సవంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఆరణి మదన్‌కు ఆర్కాట్ జన్మదిన శుభాకాంక్షలు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆదివారం తిరుపతి శాసనసభ్యుడు ఆరణి శ్రీనివాసులు కుమారుడు ఆరణి మదన్ జన్మదినం సందర్భంగా జనసేననాయకుడు, బలిజ సేన అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు తన కుమారుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మదన్ విదేశీ పర్యటనలో ఉన్నందున ఎమ్మెల్యే నివాసంలో జనసేన నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే చేతులమీదుగా కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆరణి జగన్, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, రాజారెడ్డి, బెల్లంకొండ సురేష్, ఆముదాల వెంకటేష్ పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232